తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, జనవరి 26, 2026 | సంపుటి-2 సంచిక-37 పేజీలు-11
The Largest Readers Local Digital Daily



## గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

5




# సోషల్ వార్..!

## మునిసిపల్ ప్రచార అస్త్రంగా సోషల్ మీడియా

- వార్డుల వారీగా ఏర్పాటవుతున్న గ్రూపులు
- వేదికలుగా వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్స్ట్రా టెలిగ్రామ్ లు
- గ్రూపుల ఏర్పాటులో తలమునకలవుతున్న పార్టీలు
- అన్ని పార్టీల గ్రూపుల్లో వార్డుల ప్రజలు
- మార్మోగుతున్న ప్రచారం
- అభ్యర్థులు ఖరారుకాకున్నా మొదలైన ప్రచార పర్వం

కొద్ది రోజుల్లోనే జరగబోతున్న మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియా వేదికగా ప్రచార పర్వం ఇప్పటి నుంచే మొదలైంది. మునిసాపల్ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ నేడో, రేపో రాబోతున్నట్లు సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలన్ని సోషల్ మీడియాను తమ ప్రచార అస్త్రంగా చేసుకునేందుకు ఏర్పాట్లు మొదలుపెట్టాయి. ఇప్పటికే కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు వార్డుల వారిగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి ఆ గ్రూపుల ద్వారా తమ పార్టీ తరపున ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి. ము ఖ్యంగా హిందువుల సెంటిమెంట్ ను ప్రధాన ప్రచార అస్త్రంగా బీజేపీ మలుచుకుంటోంది. ఆ పార్టీతో పాటు అనుబంధ సంఘాల పేరిట కూడా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి ఆ గ్రూపుల ద్వారా పరోక్ష ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు.

- మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్)

3



## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

- స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- భారీ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ దంపతులు

5






## రామయంపేటలో చిత్తారమ్మ జాతర

- అంగరంగ వైభవంగా 14వ వార్షికోత్సవం
- అమ్మవారి సేవలో పరవశించిన భక్తజనం

2

## విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- ఇద్దరు మెడికల్ ఉద్యోగులపై వేటు
- ఒకరు సస్పెండ్,ఒకరికి షోకాజు నోటీస్
- వైద్య విధుల్లో నిర్లక్ష్యం చేసినందుకు సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

5

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- మెదక్‌ను సుందరీకరిస్తాం..
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

4

# రామయంపేటలో చిత్తారమ్మ జాతర

- అంగరంగ వైభవంగా 14వ వార్షికోత్సవం
- అమ్మవారి సేవలో పరవశించిన భక్తజనం

**రామాయంపేట జనవరి 25 (సిరి న్యూస్)** రామాయంపేట పట్టణంలో శ్రీ చిత్తారమ్మ దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో, అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. వార్షికోత్సవంలో భాగంగా నేడు నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహోత్సవం భక్తుల హృదయాలను కదిలించింది. వేద పండితుల మంత్రోచ్చారణలు, ఆశీర్వచనాల మధ్య అమ్మవారి కళ్యాణం అంగరంగ వైభవంగా సాగి, ఆలయ ప్రాంగణం భక్తి మయంగా మారింది. ఈ పుణ్య కార్యక్రమానికి శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "చిత్తారమ్మ దేవి కృపా కటాక్షాలతో ఈ ప్రాంత ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వెలసాలని అమ్మవారిని ప్రార్థించాము. గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం, ప్రతి సంవత్సరం ఉత్సవాల నిర్వహణ వల్ల భక్తి భావన మరింత పెరుగుతుందన్నారు .భక్తి భావన ప్రతి ఒక్కరికీ అవసరం" అని తెలిపారు. అలాగే, రైతులను చల్లగా చూసి పంటలు సమృద్ధిగా పండేలా, రాష్ట్ర ప్రజలందరినీ చిత్తారమ్మ దేవి దయతో కాపాడాలని వారు కోరుకున్నారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక కాంతులతో వెలిగిపోయాయి. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, pacs మాజీ చైర్మన్ బాధే చంద్రం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, పుట్టి యాదగిరి, ఆలయ నిర్వాహకులు మర్కు దత్తు సాగర్, దోమకొండ యాదగిరి, నాగభూషణం, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అస్నోద్దీన్, మద్దెల రమేష్, చింతల రాములు, సగర సంఘ యూత్ సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. చిత్తారమ్మ తల్లి జాతరతో రామయంపేట పట్టణం భక్తి తరంగాల్లో మునిగిపోయి, పండుగ వాతావరణాన్ని తలపించింది.







# చిత్తారమ్మ ఆలయ అభివృద్ధికి కృషి

- మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**రామాయంపేట జనవరి 25 (సిరి న్యూస్)** రామాయంపేట మండల కేంద్రంలోని చిత్తారమ్మ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం చిత్తరమ్మ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. చిత్తరమ్మ వార్షిక బ్రహ్మోత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కంటారెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, మాజీ పిఏ సిఎస్ చైర్మన్ బాదే చంద్రం, పుట్టి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



# చిత్తారమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పూజలు

**రామాయంపేట జనవరి 25 ( సిరి వార్త)** రామాయంపేట మండల కేంద్రంలోని చిత్తారమ్మ దేవాలయం బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే రోహిత్ రావు పాల్గొన్నారు. ఆదివారం నిర్వహించిన అమ్మవారి కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే రోహిత్ రావుకు నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గజవాడ నాగరాజు, పట్టణ అధ్యక్షులు చింతల స్వామి, మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర దేమే యాదగిరి తో పాటు తదితరులు పాల్గొన్నారు






# సోషల్ వార్.!

## మునిసిపల్ ప్రచార అస్త్రంగా సోషల్ మీడియా

- వార్డుల వారీగా ఏర్పాటవుతున్న గ్రూపులు
- వేదికలుగా వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్స్ట్రా టెలిగ్రామ్ లు
- గ్రూపుల ఏర్పాటులో తలమునకలవుతున్న పార్టీలు
- అన్ని పార్టీల గ్రూపుల్లో వార్డుల ప్రజలు
- మార్మోగుతున్న ప్రచారం
- అభ్యర్థులు ఖరారుకాకున్నా మొదలైన ప్రచార పర్వం

**మెదక్ ప్రతినిధి:జనవరి 25(సిరి న్యూస్)** కొద్ది రోజుల్లోనే జరగబోతున్న మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియా వేదికగా ప్రచార పర్వం ఇప్పటి నుంచే మొదలైంది. మునిసాపల్ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ నేడో, రేపో రాబోతున్నట్లు సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలన్ని సోషల్ మీడియాను తమ ప్రచార అస్త్రంగా చేసుకునేందుకు ఏర్పాట్లు మొదలుపెట్టాయి. ఇప్పటికే కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు వార్డుల వారిగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి ఆ గ్రూపుల ద్వారా తమ పార్టీ తరపున ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి. ము ఖ్యంగా హిందువుల సెంటిమెంట్ ను ప్రధాన ప్రచార అస్త్రంగా బీజేపీ మలుచుకుంటోంది. ఆ పార్టీతో పాటు అనుబంధ సంఘాల పేరిట కూడా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి ఆ గ్రూపుల ద్వారా పరోక్ష ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను హైలెట్ చేస్తూ వార్డుల్లో తమ ప్రచారాన్ని ఇప్పటికే మొదలుపెట్టిదంటున్నారు. దీనికి తోడు మైనార్టీ వార్డుల్లో యంఐయం పార్టీ సైతం ఇదే తరహా ప్రచారాన్ని మొదలుపెట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. ఇదిలా ఉండగా బీఆర్ఎస్ పార్టీ సైతం ఇప్పుడిప్పుడే ఇదే తరహా ప్రచారాన్ని చేపట్టేందుకు ప్రయత్నా లు మొదలుపెట్టింది. ఇలా ప్రధాన పార్టీలన్ని వార్డుల వారీగా ఓ వైపు పార్టీల పేరిట, మరో వైపు ధార్మిక సంఘాలు, ఆధ్యాత్మిక యువజన సంఘాల పేరిట గ్రూపులను ఏర్పాటు చేయ డంలో తలమునలవుతున్నాయి. ఈ సారి జరగబోతున్న మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో సోషల్ మీడియా పాత్ర అత్యంత కీలకంగా మా రబోతోందని, ఈ ప్రచారమే ప్రధాన అస్త్రం ఆవుతోందని చెబుతున్నారు. ప్రస్తుతం ప్రతి ఓటరు వద్ద సెల్ ఫోన్ లు ఉండడం అలాగే వీరంతా సోషల్ మీడియాను విసృతంగా ఫాలో అవుతు న్న కారణంగా వాట్సాప్ గ్రూపుకు ప్రాధాన్యత ఏర్పడుతోంది. అలాగే పేస్ బుక్,వాట్సాప్, ఇన్స్టా గ్రామ్ పాటు టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియా వేది కలను సైతం తమ ప్రచార అస్త్రాలుగా మలుచుకునేందుకు ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే ప్రయత్నాలు మొదలుపెట్టాయి.

### వార్డుల వారీగా ఇంచార్జీలు నియామకం

కాగా సోషల్ మీడియా ను ప్రచార అస్త్రంగా మలు చుకునే క్రమంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు వార్డుల వారిగా ఇంచార్జీలను నియమించుకుంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీలు వార్డుల వారిగా తమ ఇంచార్జీలను నియమిం చుకొని గ్రూపులను ఏర్పాటు చేసుకునే పనిలో నిమగ్నమయ్యాయి. ఈ ఇంచార్జీలంతా తమ వార్డులోని పార్టీ మద్దతుదారులు, సానుభూతి పరులతో పాటు తమకు అనుకూలంగా వ్యవహ రించే వారు అలాగే తటస్థులను సైతం గ్రూపు లో సభ్యులుగా చేర్చుకుంటున్నారు. ఆయా పార్టీల ఇంచార్జులే గ్రూపుకు ఆడ్మిన్లుగా వ్యవ హరిస్తూ వారు మాత్రమే పోస్టులు పెట్టే విధంగా చూసుకుంటున్నారు. ఈ సోషల్ మీడియా సమన్వయకర్తలను వార్డుల వారిగా ఇంచార్జీ లతో టచ్లో ఉంటూ పార్టీ రాష్ట్ర, జిల్లా కమిటీల తరపున జారీ అయ్యే అన్ని ప్రకటనలను అలాగే పథకాల ప్రాధాన్యతను ఈ గ్రూపుల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నాయి. ఎన్నికలు అయ్యే వరకు ఈ ఇంచార్జీలు నిరాటకంగా ఎన్నికల ప్రచారానికి సంబంధించి అన్ని రకాల పోస్టులను వైరల్ చేస్తూ తమ అభ్యర్థుల గెలుపులో కీలక పాత్ర పోషించేం దుకు సిద్ధమవుతున్నారం టున్నారు.



### అభ్యర్థులు ఖరారుకాకున్నా మొదలైన ప్రచార పర్వం...

ఇప్పటి వరకు మున్సిపల్ ఎన్నికలకు సంబం దించి షెడ్యూల్ జారీకాకపోవడం, అలాగే దీనికి సంబం దించి అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కూడా మొదలుకాకపోయిన ప్పటికి పార్టీల పరంగా మాత్రం ప్రచారం ఊపందుకుంటోంది. మొత్తానికి సోషల్ మీడియా ప్రచారం రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా మారబోతుండడమే కాకుండా ఈ ప్రచారానికి సంబందించి అభ్యర్థులపై వ్యయభారాన్ని కూడా తగ్గించనుందని అంటున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- మెదక్ ను సుందరనం దనవనంగా తీర్చిదిద్దుతా
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు
- మెదక్ లో రూ 4.2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**మెదక్ ప్రతినిధి:జనవరి 25(సిరి న్యూస్) :** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మెదక్ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు అన్నారు.మెదక్ మున్సిపాలిటీని సుందరనందనవనంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. ఆదివారం మెదక్ పట్టణ అభివృద్ధి కోసం టియుఎస్ఐడిసిల ద్వారా మంజూరైన నిధులలో నుండి రూ 4.32 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన లు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలోని 32 వార్డులు అభివృద్ధిలో ఆదర్శంగా ఉండేందుకు కృషి చేస్తానన్నారు. పట్టణంలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సిఎస్ఐ మహాదేవాలయంలో రూ.30 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. అంతేగాకుండా నగర అభివృద్ధి క్రింద రూ.18 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. టియుఎస్ఐడిని ద్వారా రూ.38 కోట్లు రావడం జరిగిందన్నారు. వీటన్నింటిని కూడా క్షేత్రస్థాయిలో పనులు చేపట్టేలా టెండర్లు పిలవడం జరిగిందని. అందులో భాగంగానే నేడు రూ 4.82 కోట్ల 9 పనులకు శంకుస్థాపన లు చేశామని వివరించారు. రాబోయే రోజు మరో రూ.84 కోట్ల అభివృద్ధి పనులకు సైతం అంచనాలు పూర్తి చేసుకొని భూమిపూజ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు గంగాధర్, మేడి మధుసూదన్రావు, చిం తల నర్సింలు, బొద్దుగుల క్రిష్ణ, ప్రవీణ్ గౌడ్, రాజలింగం, బొజ్జ పవన్, అనిల్, తొడుపునూరి శివరామ కృష్ణ, కొండా శ్రీనివాస్, మన్సూర్ అహ్మద్, బాలరాజు, ఉమర్ తదితరులు ఉన్నారు.








# గ్రంథాలయంగా మారుతున్న తరగతి గదులు

- రుద్రారం ప్రాథమిక పాఠశాలలో వినూత్న ప్రయత్నం

**(పటాన్ చెరు, సిరి న్యూస్)** ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉండాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు ముందుకు వస్తే ఎలా మార్పు సాధ్యమవుతుందో చూపిస్తున్న ఉదాహరణ ఇది. ప్రభుత్వ ఉపాధ్యాయులు కె. నరసింహులు, రఘు రాంరెడ్డి తమ అంకితభావం, శ్రమతో పాఠశాల రూపు రేఖల నే మార్చు తున్నారు. పాఠశాల సమయానికి ముందే ఉదయం 6 గంటల నుంచి, అలాగే సాయంత్రం నుంచి రాత్రి 10 గంటల వరకు నిరంతరంగా పనిచేస్తూ, పాఠశాల సమయంలో పాఠాలు బోధిస్తూ, మొత్తం 15 రోజుల పాటు, సెలవు దినాలలో కూడా అలసట లేకుండా శ్రమించారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో సుమారు 80 లీటర్ల కలర్ ఉపయోగించి అన్ని తరగతి గదులను అందంగా తీర్చిదిద్దుతున్నారు. పాఠశాల అభివృద్ధే లక్ష్యంగా, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఉపాధ్యాయుడు నరసింహులు ముందడుగు వేశారు. తన తోటి ఉపాధ్యాయుల సహకారంతో అన్ని తరగతి గదులను ఆకర్షణీయంగా మార్చే ప్రయత్నం కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమం ఇంకా కొన సాగుతూనే ఉంది. ప్రభుత్వ పాఠశాలలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాల నే ఉద్దేశంతో పాఠశాల నే దేవాలయం గా భావిస్తూ పనిచేస్తున్న నరసింహులు, గతంలోనే తన స్వంత ఖర్చులతో ఒక తరగతి గదిని అత్యంత అందంగా (గ్రంథాలయం గా) తీర్చిదిద్దారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో మొత్తం పాఠశాలనే గ్రంథాలయంగా (బొమ్మలు-పదాలు) తీర్చిదిద్దాలనే ఆశయంతో ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనుమల రాంచందర్, ఉపాధ్యాయులు సుసంగీత, విజయలక్ష్మి తమ సహాయాన్ని అందిస్తున్నారు. ఉపాధ్యాయుడు రఘు రాంరెడ్డి జత కలవడం నాకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందని ఉపాధ్యాయుడు నరసింహులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు కూడా మార్పుకు సిద్ధమని, అంకితభావంతో పనిచేస్తే అద్భుతాలు సాధ్యమని ఈ ఉపాధ్యాయుల కృషి స్పష్టంగా నిరూపిస్తోంది.

# కుల సంఘాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి
- ఎం.ఎన్.ఆర్ యువ సేన వ్యవ స్థాపకులు నరేందర్ రెడ్డి

**గుమ్మడిదల రూరల్ , జనవరి 25 ( సిరి న్యూస్ )**కుల సంఘాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని మాజీ సర్పంచ్ ఇందుల సురేందర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ ఎంఎన్ఆర్ యువసేన వ్యవస్థాపకులు మూడు చింతల నరేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో ముదిరాజ్ సంఘం భవనం పై అంతస్తు నిర్మాణానికి కడప ఎక్కించే కార్యక్రమాన్ని నిర్వహించారు. సంఘం అధ్యక్షులు కాశ బోయిన ఆంజనేయులు ఆధ్వర్యంలో కుల సంఘం పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిపారు ముదిరాజ్ కుల సంఘం అభివృద్ధి దిశగా చేపట్టిన ఈ నిర్మాణం కీలకమైన ముందడుగుగా పేర్కొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ సర్పంచ్ ఇందుల సురేందర్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ మూడు చింతల నరేందర్ రెడ్డి భవనం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుల సంఘాలకు సొంత భవనాలు ఉండటం వల్ల సామాజిక ఐక్యత పెరుగుతుందని సంఘ బలం మరింత బలపడుతుందని తెలిపారు. ముదిరాజ్ సంఘం భవనం పై అంతస్తు నిర్మాణం పూర్తయితే సంఘ సమావేశాలు సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ నిర్మాణానికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని వారు భరోసా ఇచ్చారు. కుల సంఘాల అభివృద్ధి ద్వారా గ్రామ మున్సిపాలిటీ స్థాయిలో సామాజిక స్థిరత్వం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింగ్ రావు తులసి దాస్ వడ్డే అశోక్ మహిపాల్ రెడ్డి ఆకుల ఆంజనేయులు తుడుం శ్రీనివాస్ కవ్వం రవీందర్ రెడ్డి సంతోష్ రెడ్డి నల్ల సురేష్ గౌడ్ నర్సింగ్ సాగర్ సంఘం నాయకులు దేవుని చెరువు నర్సింలు జిన్నా నాగయ్య జిన్నా మల్లేష్ కోర్వతి ఆంజనేయులు శ్రీశైలం విట్టల్ తదితర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు







# గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

మెదక్ , జనవరి 25(సిరిన్యూస్) గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు . జిల్లా కేంద్రంలోని పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఆదివారం జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని, స్టేజి,మైకూ, పార్కింగ్, సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, త్రాగు నీరు, విద్యుత్,శకటాల ప్రదర్శన, వందన సమర్పణ, ఉపన్యాసం, చివరగా ముగింపు వరకు వీక్షకులకు, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు ఉన్నారు.







# ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

- స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- భారీ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ దంపతులు

**మెదక్, జనవరి 25(సిరిన్యూస్) :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని,18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయం నుండి బాలుర జూనియర్ పాఠశాల మరియు కళాశాల మైదానం వరకు 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారీ ర్యాలి నిర్వహించారు.కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు పాల్గొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లా అధికారులు, ఓటర్ల అందరిచే ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 16 వ జాతీయ ఓటరు దినోత్సవము సందర్భంగా కళాశాల మైదానం గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన సమావేశములో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహనా కలిపించికోవాలని సూచించారు.పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు,ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు పూర్తి అయిన ఎనిమిది మందికి ఓటు హక్కు కలిపిస్తూ బ్యాడ్జీలు పంపిణి చేశారు. ప్రజాస్వామ్యములో 85 సంవత్సరాల నుండి ఓటు హక్కు వినియోగించుకున్న ముగ్గురు సీనియర్ సిటిజన్స్ కు ఈసందర్బంగా శాలువాలతో సన్మానం చేశారు.ఓటరు అవగాహనా కార్యక్రమాలలో విస్తృతంగా పాల్గొని అత్యుత్తమ ప్రటమ కనబరిచిన వారికి సర్టిఫికేట్ లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, వ్యవసాయ అధికారి దేవకుమార్ , మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ,ఇంటర్మీడియట్ అధికారి మాధవి,తాహాసిల్దార్ లక్ష్మణ్ బాబు , ఎన్నికల తాహాసిల్దార్ గఫార్, డీఎస్పీ ప్రసన్నకుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్రరాజు, అన్ని శాఖల అధికారులు,ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







# విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

- ఇద్దరు మెడికల్ ఉద్యోగులపై వేటు
- ఒకరు సస్పెండ్,ఒకరికి షోకాజు నోటీస్
- వైద్య విధుల్లో నిర్లక్ష్యం చేసినందుకు సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

<

**మెదక్, జనవరి,25(సిరిన్యూస్)** విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను హెచ్చరించారు. ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ దవాఖానలో పబ్లిక్ హెల్త్ డైగ్నోస్టిక్ ల్యాబ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ దవాఖానలో ఉన్న పబ్లిక్ హెల్త్ డైగ్నోస్టిక్ లాబొరేటరీలో ఇద్దరి ఉద్యోగులు గైర్హాజర్ అయినట్లు కలెక్టర్ తనిఖీలో రుజువైనందున ల్యాబ్ టెక్నీషియన్ ను సస్పెండ్ చేశారు. ల్యాబ్ మేనేజర్ కు షోకాజ్ నోటీసులు అందించారు. ఎవరైనా ఉద్యోగులు విధుల్లో నిర్లక్ష్యం చేస్తే, సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవన్నారు.




# వైద్యులు సమయపాలన పాటించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**రామాయంపేట జనవరి 25 (సిరి న్యూస్)** రామాయంపేట మండల కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్ సీ) లోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ...వైద్యులు , సిబ్బంది సమయపాలన పాటించాలని, మందులన్నీ అందుబాటులో ఉండాలన్నారు. రోగులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కోరికలు తీర్చే బంగారు తల్లి శ్రీ నల్ల పోచమ్మ తల్లి



- నల్ల పోచమ్మ ను దర్శించుకున్న భక్తులు
- ముడుపులు కట్టి మొక్కులు చెల్లించుకుని
- బోనమెత్తిన మహిళలు విందు వినోదాలతో బంధువులు
- శివసత్తుల పూనకాలు పోచమ్మ తల్లికి జై అంటూ మారుమ్రోగిన ఆలయం



**కౌడిపల్లి జనవరి 25 ( సిరి న్యూస్ )** కోరిన కోరికలను తీర్చి భక్తుల కొంగుబంగారంగా మారిన మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు . ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు , ఆలయ అభివృద్ధి కమిటీ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, మాజీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలుసకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటలో ఘనంగా ఓటర్ దినోత్సవం



**రామాయంపేట జనవరి 25 ( సిరి న్యూస్)** రామాయంపేట మండల కేంద్రంలో ఆదివారం జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 16వ జాతీయ ఔటర్ దినోత్సవం సందర్భంగా స్థానిక తహసీల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మెదక్ చౌరస్తా నుండి సిద్దిపేట చౌరస్తా వరకు విద్యార్థులు, అధికారులతో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు. సందర్భంగా ఓటు విలువపై ప్రజలకు అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేసుకొని, సమర్థ నాయకున్ని ఎన్నుకోవడానికి ఎన్నికల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజనీకుమారి, ఎస్ఐ బాలరాజు, ఎంఈఓ శ్రీనివాస్, ఆర్ ఐ లు మహమ్మద్ గౌస్, గోపి, బి ఎల్ వోలు, ఆర్పీలు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు..



**రామాయంపేట జనవరి 25 (సిరి న్యూస్)** రామాయంపేట పట్టణంలోని కళాశాల మైదానంలో ఆయుష్ శాఖ యోగ శిక్షకులు మద్దెల భరత్ ఆధ్వర్యంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దెల భరత్ మాట్లాడుతూ సూర్యుని రథం దక్షిణాయనం నుంచి ఉత్తరాయణం వైపుకు పయనం ప్రారంభించే రోజు రథసప్తమి. దక్షిణాయనంలో మందగతిలో పయనించే భాస్కరుడు ఉత్తరాయణ ప్రారంభం నుంచి క్రమక్రమంగా తీక్షణమైన కిరణాలతో ప్రకాశిస్తాడు. కావున ఈ రోజున సూర్య నమస్కారాలు చేయడం వలన ఆరోగ్యం పెంపొందించుకోవడంతో పాటు ఆధ్యాత్మిక బలం చేకూరుస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ సూర్య నమస్కారాలు ప్రతిరోజూ చేయాలని కోరారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామిరెడ్డి, పుట్టి శ్రీనివాస్, మధునాల స్వామి, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**నర్సాపూర్ జనవరి 25 (సిరి న్యూస్)**మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున తరుణంలో నర్సాపూర్ మున్సిపల్ పరిధిలో రాజకీయం వేడెకుతుంది కౌన్సిలర్లుగా పోటీ చేద్దాం అనుకున్న నాయకులు పార్టీల నుండి ఆమోదం రాకపోవడంతో వివిధ పార్టీలో అసమ్మతి వర్గ నాయకులు మరొక పార్టీలోకి వెళుతున్నారు పట్టణంలో 1, 6 వ వార్డుల నాయకులు కార్యకర్తలు ఆదివారం నర్సాపూర్ క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# శివంపేట మండల జాతీయ ఓటర్ దినోత్సవ భారీ ర్యాలీ

- తహసీల్దార్ కమలాద్రి చారి



**శివంపేట్ జనవరి 25 ( సిరి న్యూస్)** శివంపేట మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవాన్ని తాహసిల్దార్ కమలాద్రి చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రంలో వాడవాడలో తిరుగుతూ నినాదాలు ఇచ్చారు .ఇది మనకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు అని నినాదాలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ అనంతరం తాహసిల్దారు ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ షీపీయోద్దీన్, పోలీస్ సిబ్బంది, స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేష్, మరియు రెవెన్యూ సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది, ఆశ వర్కర్లు స్థానిక ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రథసప్తమి సందర్భంగా గురు పీఠంలో ప్రత్యేక పూజలు



**శివంపేట్ జనవరి 25 ( సిరి న్యూస్)** శివంపేట మండల పరిధిలోని గూడూరు శ్రీ గురుపీఠంలో ఆదివారం రథసప్తమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. పీఠంలోని శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతన సన్నిధిలో అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. రథసప్తమి నాడు దత్తదేవుని ఆరాధన వల్ల ఆరోగ్యం, ఐశ్వర్యం ప్రాప్తిస్తాయని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో సాయిబాబ భక్తులు, మరియు దత్తాత్రేయ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కౌడిపల్లి లో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం




**కౌడిపల్లి జనవరి 25 ( సిరి న్యూస్ )** జాతీయ 16వ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కౌడిపల్లి మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్,ఎంపీడీవో, ఎస్సై, ఎంఈఓలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు మూల స్తంభమని, ప్రతి 18 సం,, నిండిన పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు వేయడం ద్వారా ప్రజలు తమ నాయకులను ఎంపిక చేసే అవకాశం లభిస్తుందని, ఇది ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు చిన్న వయసు నుంచే ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలుసుకుని, భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. ర్యాలీ ద్వారా ఓటరు అవగాహన సందేశాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జహీర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయ,పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం



**నార్సింగి, జనవరి 25 (సిరి న్యూస్) :** మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్కూల్ అసిస్టెంట్ (హిందీ) ఉపాధ్యాయురాలు లలిత పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రవిచందర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ఎం.ఈ.ఓ గంగా బాయి, శేరిపల్లి కాంప్లెక్స్ హెచ్.ఎం తిరుపతి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు లలిత జీవితం ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు ఆదర్శమని అన్నారు. నిస్వార్థమైన ఉద్యోగ జీవితాన్ని గడిపిన లలిత నేడు ఉద్యోగ విరమణ పొందారని, శేష జీవితం ఆరోగ్యం గా సంతోషంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా నార్సింగి సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ యెన్నం రాజేందర్ రెడ్డి, వార్డు సభ్యురాలు నికిత, వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు, లలిత కుటుంబ సభ్యులు, బంధువులు లలిత ను సన్మానించారు. పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# టేక్మాల్ లో ముగిసిన దర్గా ఉర్సు ఉత్సవాలు



**టేక్మాల్ జనవరి 25: సిరి న్యూస్:** టేక్మాల్ హజ్రత్ షాహీదల్లా ఖాద్రి 198వ దర్గా ఉర్సు ఉత్సవాలు ఆదివారంతో ముగిసిన సందర్భంగా దర్గా పీఠాధిపతి హజ్రత్ సయ్యద్ అహ్మద్ నూరుల్లహ ఖాద్రి గ ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న టేక్మాల్ గ్రామ ప్రజలకు దర్గా ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులకు యువకులకు అధికారులందరికీ ప్రతేక ధన్యావాదాలు తెలిపిన మెదక్ జిల్లా ముస్లిం మైనార్టీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీం, అధేవిదంగా గ్రామ ప్రజలు పౌరులు అందరూ బాగుండాలని దేవునికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి, ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు యం ఏ సలీం ఆధ్వర్యంలో ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. టేక్మాల్ దర్గా పీఠాధిపతి హజ్రత్ సయ్యద్ అహ్మద్ నూరుల్లహ ఖాద్రి గారికి, పీఠాధిపతి గా బాధ్యత చేపట్టి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా శాలువా పూలమాలతో సత్కరించి మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కార్పొరేటర్ అహ్మద్ సర్ఫరాజ్ సిద్ధికి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు ఎం ఏ ముక్తార్, మూర్తుజ తౌసిక్, ఎం ఏ సుభాన్, మహమ్మద్ షౌకత్, మహమ్మద్ ఇక్బాల్,కిఫాయత్ అలీ ,తహాఫుజ్ అలీ, ఖలీద్ ,తస్లీం,ఎం ఏ బాసిత్ నిజామి,ఎం ఏ అజీజ్, ఎం డి షాకీర్ , సలాఉద్దీన్,సయీద్ పటేల్, రెహమాన్, గౌస్, వసీం, రహ్మత్, దస్తగీర్, సయీద్, ఫిరోజ్,వసీ, హాశం, దర్గా ఉర్సు ఉత్సవా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 16వ వార్డులో ఇంటింటి ప్రచారం



**తూప్రాన్ జనవరి 25 సిరి న్యూస్** తూప్రా మున్సిపాలిటీలో 16వ వార్డులో ఆదివారం బిజెపి కార్యకర్తలు ఉదయం నుంచి ఇంటింటి ప్రచారం నిర్వహించి మోడీ చేస్తున్న అభివృద్ధి పనులు మున్సిపాలిటీకి కేంద్రం నుంచి వస్తున్న నిధులను వివరిస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే బిజెపికి మద్దతు ఇవ్వాలని చదువుకున్న అభ్యర్థి లెక్చరర్ కావడంతో వార్డులో ఉండి నిత్యం ప్రజల మధ్యలో ఉండే అభ్యర్థికే ఓటు వేసి గెలిపించాలని కోరారు కార్యక్రమంలో అభ్యర్థి కంటాయపాలెం నవ్య శ్రీ, వేణుగోపాల్ బిజెపి నాయకులు తాటి విట్టల్ పోతరాజు శరత్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్ సీనియర్ నాయకులు కొజ్జపురం మధుసూదన్ గౌడ్ వైస్ ప్రెసిడెంట్ పోతరాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**రామాయంపేట జనవరి 25 (సిరి వార్త)** రామయంపేట పట్టణంలో ప్రముఖ సంఘ సేవకుడు ,కాంగ్రెస్ కార్యకర్త పుట్టి సందీప్ తన వార్డులో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ మధ్యనే శ్రీరామ్ మనమ్మ మంగలి మహిళ శివయికం అవడం జరిగింది. గత పది సంవత్సరాలుగా శ్రీరామ్ మనమ్మ క్యాన్సర్ తో పోరాటం చేసి గత వారంలో ఆ తల్లి తుది శ్వాస విడిచింది. ఈ యొక్క విషయాన్ని తెలుసుకున్న పుట్టి సందీప్ తీవ్ర దిగ్భ్రాంతి గురయ్యారు .ఈ యొక్క మరణ వార్త విన్న తర్వాత పుట్టి సందీప్ వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆ యొక్క కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి, మరియు రాబోయే రోజుల్లో వారి యొక్క కుటుంబానికి అండగా ఉంటానని ఆయన తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీవాసులు యువకులు పాల్గొనడం జరిగింది.

## ఓటు హక్కును నిర్భయంగా
# వినియోగించుకోవాలి



**వెల్దుర్తి జనవరి 25,(సిరి న్యూస్ ):** ఓటు హక్కును నిజాయితీగా, నిర్భయంగా వినియోగించుకోవాలని స్థానిక తాహసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని తహసీల్దార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతియువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరి ఓటు కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, అసిస్టెంట్ శ్రీకాంత్, గిర్దావర్ నర్సింగ్ యాదవ్, ఆపరేటర్లు, వివిధ గ్రామ పాలనా,అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు,పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో చేరిన 1వ వార్డ్ నెంబర్ సభ్యులు



**జహీరాబాద్ జనవరి 25 ( సిరి న్యూస్** )<జహీరాబాద్ జనవరి 25 పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నాడు శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు , ఎన్నికల ఇంచార్జీ దేవీప్రసాద్, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో సంఘ సేవకులు , సూరరంపల్లి వెంకటేశం గుప్తా తో పాటుగా 15మంది ,1వ వార్డ్ కు చెందిన వారు స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈసందర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు దేవీప్రసాద్ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ వారికి గులాబీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది....మాణిక్ రావు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వం పట్ల విశ్వాసం ప్రకటించి బి ఆర్ ఎస్ లో చేరుతున్న నాయకులు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాడానికి కృషి చేయాలని కోరారు, ఎన్నికల ఇంచార్జ్ దేవీప్రసాద్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా కెసిఆర్ పాలన రావాలని కోరుకుంటున్నారు, గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ప్రభుత్వంఅనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు, పరిపాలన చేయాలని ప్రజలు అధికారం ఇస్తే ప్రతికార పాలన చేస్తున్నారని మండిపడ్డారు, జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 37 వార్డులలో బి ఆర్ ఎస్ గెలుపు కోసం కలిసికట్టుగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు, హరీశ్ రావు జహీరాబాద్ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారని జహీరాబాద్ మున్సిపల్ లో గెలుపొంది కెసిఆర్ కు కానుకగా ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం,సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజి



పట్టణ అధ్యక్షులుమొహియుద్దీన్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,మాజి ఆలయ చైర్మన్నరసింహ గౌడ్,నాయకులు ఆర్.సుభాష్,ఎస్సీ సెల్ పట్టణఅధ్యక్షులుశివప్ప,నరసింహ రెడ్డి ,ప్రభు,సత్యం ముదిరాజ్,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు

# చుంచన కోటలో కోటి శ్రీ రుద్ర శ్రీ సూక్త పారాయణం



- **శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి**
- **మహిళల చేత లక్ష పుష్పార్చన**
- **అన్నప్రసాద వితరణ**

**గుమ్మడిదల, జనవరి 25 (సిరి న్యూస్):** కోటి శ్రీ రుద్ర శ్రీ సూక్త పారాయణ అంతర్గత శ్రీ రుద్ర శ్రీ సూక్త పారాయణ, లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని ఆదివారం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం చుంచన కోట గ్రామంలో శ్రీ భువనేశ్వరి మాత దేవాలయంలో రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారి ఆధ్వర్యంలో కోటి విరుద్ధ పారాయణంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రజలే కాకుండా ఇతర జిల్లాల నుండి భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**మహిళల చేత లక్ష పుష్పార్చన**

మహా రుద్రం కార్యక్రమంలో భాగంగా మహిళల చేత లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణముల మధ్య నిర్వహించారు. అనంతరం పుష్పార్చన నిర్వహించిన పూలను భువనేశ్వరి మాత అమ్మవారికి సమర్పించారు. మహా రుద్రం కార్యక్రమంలో భాగంగా వచ్చిన భక్తులకు మహా ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.







# రేజింతల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ



**సదాశివపేట. జనవరి 25. (సిరి న్యూస్)** సదాశివపేట మండలంలోని రేజింతల్ గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీలో భాగంగా గ్రామ సర్పంచ్ గడీల ఆశి రెడ్డి చేతుల మీదుగా గ్రామంలోని మహిళలందరికీ ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు అందించడం జరిగింది.ఈ సందగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, బడుగు బలహీన వర్గాల సంక్షేమ కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘం సిఏ, డ్వాక్రా సంఘం సభ్యులు, గ్రామ ఉప సర్పంచ్ ముక్క గళ్ళ అశోక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు మల్కయ్య, యాదయ్య, చిన్న, ప్రశాంత్, లలిత గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## ఉత్తమ ఎలక్టోరల్ అవార్డ్ అందుకున్న తహసీల్దార్




**ఝరాసంగం జనవరి 25 సిరి న్యూస్:** కేంద్ర ఎన్నికల కమీషన్ నియమావళిలో భాగంగా నిర్వహించే సర్ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు తెలంగాణ రాష్ట్రంలో 5 మంది ఏఈఆర్ఓలకు జాతీయ స్థాయిలో బెస్ట్ ఎలక్టోరల్ప్రాక్టీస్ అవార్డ్ 2025 దక్కింది. అందులో ఝరాసంగం మండల తహసీల్దార్ సి.భాస్కర్ అవార్డ్ పొందిన వారిలో ఉన్నారు. ఆదివారం హైదరాబాద్లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్రెడ్డి,డిప్యూటి చీఫ్ ఎన్నికల అదికారి సత్యవాణి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

# బీఆర్ఎస్లోకి గంగాపూర్ సర్పంచ్, ఉపసర్పంచ్



**ఝరాసంగం జనవరి 25 సిరి న్యూస్** ఝరాసంగం మండల పరిధిలోని గంగాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఆదివారం జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టిలో చేరారు.డిసెంబర్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఇండిపెండెంట్గా సర్పంచ్ స్థానానికి పోటీ చేసి గెలిచిన షాహదాబీ, ఉపసర్పంచ్ సుజాతతో పాటు వార్డు సభ్యులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టిలో చేరారు. ఈ సందర్భంగా వారిని కండువా కప్పి సాదరంగా పార్టిలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశం కేతకి ఆలయ చైర్మన్ లు నీల వెంకటేశం, నరసింహ గౌడ్, తుమన్ పల్లి సర్పంచ్ సోయల్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## అందోల్ రంగనాథ స్వామి ఆలయంలో
# గరుడ పుష్కరిణి భూమి పూజ

**అందోల్ జనవరి 25 (సిరి న్యూస్)** అందోల్ పట్టణంలో భూనీల సామెత శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో గరుడ పుష్కరిని భూమి పూజ చిదిరే శ్యామ్నాథ్ శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దత్తు పంతులు ,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ శేరి జగన్మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాచకొండ ప్రదీప్ గౌడ్, మాజీ కౌన్సిలర్ తొట్ల రామకృష్ణ, బోయిన్ మల్లేశం, సంపత్, రొయ్యల సత్యం, సందీప్, రొయ్యల శ్రీనివాస్, శివ, నరేందర్, సంతోష్, మల్లేశం, భూమయ్య, పుర్ర సంతోష్ ,గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు రంగనాథ స్వామి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పేట మున్సిపాలిటీ
# 11 మంది అభ్యర్థుల పేర్లు విడుదల



**సదాశివపేట. జనవరి 25. (సిరి న్యూస్)** సదాశివపేట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి పట్టణంలో మున్సిపల్ ఎన్నికలను బి ఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుని మున్సిపల్ కైవసం చేసుకుంటుందని అన్నారు. 26 వార్డులకు 11 మంది అభ్యర్థుల పేర్లు ఆదివారం నాడు ప్రకటించడం జరిగింది.

వార్డు నెంబర్ 1. ఫణి కృష్ణ . 4.నసీరుద్దీన్. 7.విద్యాసాగర్ రెడ్డి . 9. బేగరి ప్రశాంత్ 11. వైద్యం పవన్ 12. చీల స్వరూప మల్లన్న 13. విశాలి నాగరాజ్. 16. చింతా గోపాల్. 21. మోబిన్ మోహియోద్దీన్. 24. కలీం పటేల్. 26. అపర్ణ శివరాజ్ పాటిల్.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం బి ఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, బీసీ సెల్ ప్రెసిడెంట్ సున్నం కిరణ్, యువత అధ్యక్షులు నాని, శాంత్ కుమార్, పెద్ద గౌడ్, ముంగిటి రాజేందర్ , మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అంజయ్య, మాక్సూద్ హుస్సేన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్బర్ హుస్సేన్, టిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఆత్మకూరు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

- **ఆపదలో ఆదుకున్న ఆపద్బాంధవుడు మూడు చింతల నరేందర్ రెడ్డి**
- **ఎంఎన్ఆర్ వ్యవస్థాపకుడు మూడు చింతల నరేందర్ రెడ్డి**



**గుమ్మడిదల రూరల్ , జనవరి 25 ( సిరి న్యూస్)** అనారోగ్యంతో మృతి చెందిన కడేకర్ లక్ష్మణ్ కుటుంబానికి మూడు చింతల నరేందర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు గురువారం గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోనీ కడేకర్ లక్ష్మణ్ అనారోగ్యంతో మృతి చెందాడు ఈ విషయం స్థానిక నాయకులు ఎంఎన్ఆర్ వ్యవస్థాపకులు ప్రజాసేవకుడు మూడు చింతల నరేందర్ రెడ్డి కి తెలియజేశారు విషయం తెలిసిన వెంటనే ఆ కుటుంబానికి అండగా నిలిచి నేను ఉన్నానని ధైర్యం ఇచ్చి ఓదార్చారు.. ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.. మండలి తులసీదాస్ ఆకుల ఆంజనేయులు రవీందర్ రెడ్డి రాజిరెడ్డి రాహుల్ యాదవ్ కర్ణాకర్ సంతోష్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి కుమార్ హరీష్ అజార్ జాంగిర్ నిశాంక్ అశోక్ యాదగిరి సురేష్ దినేష్ రాజేందర్ అనిల్ డిగంబర్ యువరాజ్ శుభమ్ కిషన్ నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శ్రీ ట్రస్ట్ సీఈవో రూ. 20వేలు అందజేత



- **ఆరోగ్య మిత్ర రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన ఆరోగ్య మిత్ర రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య**
- **ఆరోగ్యశ్రీ యూనియన్ ద్వారా 10000 లక్ష రూపాయలు అందజేత**
- **ఆరోగ్య మిత్ర రవీందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**అందోల్ జనవరి 25 (సిరి న్యూస్)** జోగిపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మిత్రలో విధులు నిర్వహించే రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన ఆరోగ్యశ్రీ రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య, హిమగిరి ప్రసాద్ పరామర్శించాడు. రవీందర్ కుటుంబానికి ఆరోగ్య శ్రీ ట్రస్ట్ సీఈవో 20,000 రూపాయలు మృతుడి రవీందర్ కుటుంబానికి అందజేశారు.యూనియన్ ద్వారా 10000 లక్ష రూపాయలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం రవీందర్ కుటుంబాన్ని ఆదుకోవాలని వాళ్లు ప్రభుత్వానికి నివేదన ఇస్తామని తెలియజేశారు. ప్రభుత్వం తమ నిర్వహిస్తున్న ఆసుపత్రిలోనే వాళ్ళ కుటుంబానికి ఉపాధి కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య, సంగారెడ్డి జిల్లా మేనేజర్ విజయ్ భాస్కర్, ఆరోగ్య మిత్ర యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు హిమగిరి ప్రసాద్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కోహన్స్ ఫార్మా కార్మికుల పోరాటానికి
# హెచ్ఎంఎస్ యూనియన్ పూర్తి మద్దతు

**పటాన్ చేరు, జనవరి 25, (సిరిన్యూస్)** పాశమైలారం పారిశ్రామిక వాడలోని కోహన్స్ ఫార్మా కంపెనీ ఎదుట గత 7 రోజులుగా కార్మికుల వారి కుటుంబ సభ్యులతో ధర్నా చేపట్టారు. సుమారు 600 మంది కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి న్యాయమైన హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా సంస్థలో పనిచేస్తున్న కార్మికులను ఇప్పటికీ కాంట్రాక్టు విధానంలోనే కొనసాగిస్తూ పర్మనెంట్ కార్మికులుగా గుర్తించకపోవడం అన్యాయమని హెచ్ఎంఎస్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. ఈ ధర్నాకు హెచ్ఎంఎస్ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర ప్రసాద్ పూర్తి మద్దతు ప్రకటించారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మికుల శ్రమను దోచుకుంటున్న యాజమాన్యంపై పోరాటం మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. కాంట్రాక్టు కార్మికులను పర్మనెంట్ చేసే వరకు, కార్మికులకు అన్ని హక్కులు కల్పించే వరకు హెచ్ఎంఎస్ యూనియన్ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అవసరమైతే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి ఉద్యమానికి సిద్ధమని యూనియన్ నేతలు తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లపై కార్మిక శాఖ, ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని హెచ్ఎంఎస్ యూనియన్ డిమాండ్ చేసింది.

# రథ సప్తమి సందర్భంగా
# జోగినాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**అందోల్ జనవరి 25 (సిరి న్యూస్)** జోగిపేట పట్టణంలో శ్రీ జోగినాథ స్వామి ఆలయం వద్ద శ్రీ జోగినాథ స్వామి వారి రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి. శివశంకర్, గూడెం మల్లయ్య, డిబి నాగభూషణం, రామ గౌడ్, మల్లిఖార్జున్, చాపల వెంకటేశం, రంగ సురేష్, పిట్ల లక్ష్మణ్, పి.ప్రవీణ్ కుమార్, తమ్మలి నర్సింలు, నర్రా నాగేష్, బాయికాడి భూమయ్య, ప్రేమ్ కుమార్, బే రవీందర్, నవీన్ కుమార్, పాండు రంగం, బస్వా శివ కుమార్, అంబిలిగే రాజేందర్, అల్లే యాదగిరి, అంతం శ్రీనివాస్, డాకురీ మాణిక్యం, బాయికాడీ శ్రీశైలం, జగదీశ్వర్ మరియు రథోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వెలిమల గ్రామంలో శ్రీ మల్లికార్జున బ్రహ్మరాంబ
# మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



**పటాన్ చెరు, జనవరి 25, (సిరి న్యూస్)** పటాన్ చెరు నియోజకవర్గ పరిధి లోని వెలిమల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మల్లికార్జున బ్రహ్మరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ హాజరై స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, శాంతిని, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కురుమ సంఘం సభ్యులు ప్రతి సంవత్సరం సంప్రదాయబద్ధంగా ఈ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# దేశ భవిష్యత్తును మార్చే శక్తి ఓటుకు ఉంది




▪ తహసీల్దార్ గ్రేస్ బాయి

**నార్సింగి, జనవరి 25 (సిరి న్యూస్) :** జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని మండల కేంద్రం లో తహశీల్దార్ గ్రేస్ బాయి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులతో ఓటర్ల అవగాహన కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేస్ బాయి, ఎస్ఐ బీమరి సృజన ఓటు హక్కు వినియోగం పై మాట్లాడుతూ ఓటు వేయడం ప్రతి పౌరుని భాధ్యత అని, ప్రజా స్వామ్యం లో ఓటు ఎంతో విలువైనదని అన్నారు. నా ఒక్క ఓటుతో ఏమవుతుంది అని అనుకో వద్దని, దేశ, రాష్ట్ర, గ్రామ భవిష్యత్తు ను మార్చే శక్తి ఓటు కే ఉందన్న విషయాన్ని మరువ వద్దని అన్నారు. నిజాయితీగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఓటు వజ్రాయుధం అని, ప్రతి ఒక్కరూ ఓటు విలువ తెలుసుకుని సరైన విధంగా ఓటు హక్కు ను వినియోగించుకోవాలని అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా, డబ్బులకు ప్రలోభ పడకుండా, కుల, మత, భాషా పరమైన ప్రభావానికి లోను కాకుండా నిర్భయంగా ఎన్నికలలో ఓటు వేయాలని అన్నారు. అనంతరం ఎన్నికలలో తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించిన బీ.ఎల్.ఓ లను తహసీల్దార్ గ్రేస్ బాయి గుర్తింపు పత్రాలు, జ్ఞాపికలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీధర్, మేఘన, సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశ్ గౌడ్, మండల రేషన్ డీలర్లు, బీ.ఎల్.ఓ లు రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా కరెంటు తీగలు

▪ మమ్మల్ని పట్టించుకునే నాథుడే లేదంటున్న గ్రామస్తులు



**వెల్దుర్తి, జనవరి 25, (సిరి న్యూస్):** వెల్దుర్తి మండలం రామయ్యపల్లి గ్రామంలో ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ తీగలు ప్రజల జీవితాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. చేతికి అందే ఎత్తులో వేలాడుతున్న కరెంట్ వైర్లు ఎప్పుడు అపాయం తెచ్చిపెడతాయోనన్న ఆందోళనతో గ్రామస్తులు, రైతులు నిత్యం ప్రాణభయంతో జీవనం సాగిస్తున్నారు. ఈ పరిస్థితిపై గ్రామ సర్పంచ్ పావని మహేందర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి ఈదురు గాలులు వీచినా సరే,కరెంట్ తీగలు తెగిపడి ఇళ్లపై పడతాయేమోనన్న భయంతో ప్రజలు ఉలిక్కిపడుతున్నారు. కాలనీల మధ్యగా విద్యుత్ లైన్లు వెళ్లడంతో, కొత్త ఇళ్లు నిర్మించుకునే అవకాశం లేక ఇప్పటికీ అనేక కుటుంబాలు గుడిసెల్లోనే నివసించాల్సిన దుస్థితి నెలకొంది. ఈ సమస్య కొత్తగా ఏర్పడినది కాదని గ్రామస్తులు చెబుతున్నారు. గత పాలకులను, అప్పటి విద్యుత్ అధికారులను ఎన్నిసార్లు వేడుకున్నా సమస్య పరిష్కారం మాత్రం కనిపించలేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రశ్నలు ఇవే...

ప్రమాదం జరిగితేనేనా చర్యలు?ప్రాణ నష్టం తర్వాతేనా స్పందన? విద్యుత్ శాఖ నిర్లక్ష్య వైఖరిపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలను తొలగించి, ప్రాణ భద్రత కల్పించాలని రామయ్యపల్లి ప్రజలు, రైతులు విద్యుత్ అధికారులను గట్టిగా కోరుతున్నారు.

# ఘనంగా తిరుమల స్వామి కళ్యాణం



**నిజాంపేట, జనవరి 25 (సిరి న్యూస్):** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ తిరుమల స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.ఈ మేరకు ఆదివారం రోజున ఆయన తిరుమల స్వామిఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను సమర్పించిన అనంతరం మాట్లాడుతూ ఆలయానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ఆలయ అభివృద్ధికి పాటుపడతామని,స్వామి వారి కృపతో నియోజవర్గ మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నామన్నారు.అనంతరం జాతరలో ఏర్పాటు చేసిన కళాకారుల నృత్య ప్రదర్శన సందర్శించారు.అలాగే తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామివారిని దర్శించుకుని జాతరలో పోలీస్ భద్రత ప్రతిష్టంగా ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి రవికుమార్,ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, డైరెక్టర్లు బాజా ర మేష్, రాజిరెడ్డి, తుమ్మల రమేష్,ఎల్లాగౌడ్,కాకి రాజయ్య,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు నమోదుపై అధికారుల ర్యాలీ



**మనోహరాబాద్, జనవరి 25. సిరి న్యూస్.** 16వ జాతీయ ఓటరు నమోదు కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రమైన మనోహరాబాద్ లో రెవెన్యూ అధికారులు ర్యాలీ నిర్వహించారు. తాసిల్దార్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ దీక్షిత్ తో పాటు ఉద్యోగులు పాల్గొని ప్రతి ఒక్కరు 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు.

# బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



**నర్సాపూర్ జనవరి 25 (సిరి న్యూస్)** నర్సాపూర్ మున్సిపల్ పరిధిలో 4 వ వార్డులో ఉన్న బి జె పి పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీకి రాజినామ చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి నర్సాపూర్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళలు యువకులు నాయకులు తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ చేరారు మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవేందర్ రెడ్డి మాజీ లైబ్రరీ చైర్మన్ చంద్ర గౌడ్ నర్సాపూర్ మాజీ కౌన్సిలర్ పార్టీ సీనియర్ నాయకులు యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గీతా స్కూల్ లో ముందస్తు గణతంత్ర దినోత్సవ వేడుకలు



**తూప్రాన్ జనవరి 25 సిరి న్యూస్**తూప్రాన్ గీతా స్కూల్ లో ముందస్తు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు చిన్నారులు దేశ వీరనారీమణుల స్వతంత్ర సమరయోధుల సైనికుల పోలీస్ నాయకుల వేషధారణలో అలరించి విభిన్న పాత్రల్లో ఆకట్టుకున్నా చిన్నారులు దేశ స్వతంత్రం కోసం పోరాటం చేసిన వారి వేషధారణలతో జ్ఞాపకాలను గుర్తు చేస్తూ ఒదిగిపోయారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు చైర్ పర్సన్ పి.ఉష చిన్నారులను అభినందించారు

# ఓటర్ అవగాహన ర్యాలీ

**నర్సాపూర్ జనవరి 25 (సిరి న్యూస్)** 16 వ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం నర్సాపూర్ పట్టణంలో స్థానిక రెవిన్యూ డివిజనల్ అధికారి మహిపాల్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఓటర్ జాబితాలో పేర్లు ఉన్నవారు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి ఎటువంటి ప్రబోహాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని అన్నారు అనంతరము RDO కార్యాలయము వద్ద ఓటరు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ సబ్ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, అల్లూరి సీతారామరాజు గురుకుల పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు, పురపాలక సంఘం, రెవెన్యూ, తహసిల్దార్ పోలీసు శాఖ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రమాదాలకు నిలయంగా మారినా జాతీయ రహదారి



- రోడ్డు వెడల్పు పనులను వేగ వంతం చేయాలని సిపిఎం నిరసన

**రామచంద్రపురం(సిరి న్యూస్ 25):** నిత్యం రద్దీగా ఉండే బీరంగూడ కమాన్ చౌరస్తా, ఐటిఐ వద్దగల బస్టాండ్ దగ్గర గుంతలు తవ్వి వదిలేశారని, ఈ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదివారం సిపిఎం నాయకులు పాండురంగారెడ్డి, నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలకు నిలయంగా మారినా జాతీయ రహదారి రోడ్ వెడల్పు పనులు. జాతీయ రహదారి రోడ్డు వెడల్పులో భాగంగా గత ఆరు నెలల క్రితం ఐటిఐ ముందు పెద్ద ఎత్తున గోతులు తొవ్వారని , వాటిని ఇప్పటివరకు పూర్తి చేయకపోవడంతో నిత్యం రద్దీగా ఉండే చౌరస్తా ప్రమాదాలకు నిలయంగా మారిందని అన్నారు. నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని, రోజు వేలాదిమంది ప్రయాణికులు ఇక్కడినుండి అనేక ప్రాంతాలకు వెళుతుంటారని అన్నారు. రద్దీగా ఉండే ఈ రోడ్డు పనులు త్వరగాతిన జరగకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం, అధికారులు, కాంట్రాక్టర్లు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జార్జ్, రాములు, శ్రీనివాస్, రామ్ రెడ్డి, వెంకటేశ్వరరావు, జానీ, రామ చంద్ర మూర్తి, రాములు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, జనవరి 25, (సిరి న్యూస్)** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏం ఎల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ యువజన సేవా సమితి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై.. ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎం డీ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి ప్రిథ్వీరాజ్, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, శంకర్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రుద్రారం శంకర్, నర్రా బిక్షపతి, పృథ్విరాజు, వెంకటేష్, రాములు, నూతన అధ్యక్షులు బి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, సమితి సభ్యులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికై కృషి చేస్తా

- 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అపర్ణ శివరాజ్ పాటిల్



**సదాశివపేట. జనవరి 25. (సిరి న్యూస్)** ఆదివారం నాడు సదాశివపేట మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ల ఖరారు చేసిన సందర్భంగా 26 వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ గా అవకాశం కల్పించినందుకు అపర్ణ శివరాజ్ పాటిల్ ను పెద్దలు మాజీ మంత్రివర్యులు హరీష్ రావుకు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, పెద్దలు సదాశివపేట మున్సిపల్ అబ్జర్వర్ మఠం బిక్షపతి, సదాశివ పేట 26 వార్డ్ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అన్మిశెట్టి మల్లేశం మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలియజేశారు. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ గతంలో రెండుసార్లు మున్సిపల్ కౌన్సిలర్ గా, గత ఒక సంవత్సరం మున్సిపల్ చైర్మన్ గా అవకాశం ఇచ్చారు. ఐదు కోట్ల రూపాయలతోటి సదాశిపేటను చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడం జరిగింది. 26వ వార్డు ప్రజలకు రుణపడి ఉంటానని, వార్డును మరింత అభివృద్ధి దశలోకి తీసుకెళ్తానన్నారు. అనంతరం వార్డు ప్రజలు అపర్ణ పాటిల్ కు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గందిగె రాజు, అన్మిశెట్టి జయప్రకాశ్, బస్వారాజ్, వీరమహేందర్, వీరన, వాసు, సుక్కు,రాచప్ప, విశ్వనాథం, సర్వేశ్వర్, సతీష్, రేవనప్ప, ప్రవీణ్, సంగమేశ్వర్, వీర్రు, నాని తదితరులు పాల్గొన్నారు.

# స్రవంతి కాలేజీలో ఘనంగా చండీ పారాయణం



**జహీరాబాద్ జనవరి 25 ( సిరి న్యూస్ )** జహీరాబాద్ జనవరి 25 పట్టణ పుర పాలక సంఘ పరిధిలో గల ఆదివారం నాడు స్రవంతి కాలేజీలో కృష్ణమాచారి విజయలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వేద పండితుల నడుమ చంటి పారాయణం నిర్వహించారు ఆదివారము నుండి సోమవారం గణపతి హోమం మంగళవారం నవగ్రహ హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించుచున్నారుఈ కార్యక్రమంలో కృష్ణమాచారి దంపతులు పురోహితులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే స్వంత నిధులతో త్రాగు నీటి సమస్య పరిష్కారం



**ఝరాసంగం జనవరి 25 సిరి న్యూస్:** జహీరాబాద్ ఎమ్మెల్యే తన స్వంత నిధులతో బోరు వేయించి ఝరాసంగం మండల కేంద్రంలోని బుడుగజంగం కాలని వాసులకు త్రాగునీటి సమస్యకు పరిష్కారం చూపించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఝరాసంగం మండల కేద్రంలోని బుడగ జంగం కాలనీ వాసులు త్రాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళినా ఫలితం లేకుండా పోయింది. చివరకు స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును కలిసి సమస్యను వివరించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కాలనీలో బోరు వేయించి ఆదివారం మోటారు బిగించి బోరును ప్రారంభించారు. బోరు వేయించి స్థానిక కాలనీ వాసుల దాహార్తి తీర్చినందుకు కాలనీ వాసులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, స్థానిక సర్పంచ్ వినోదాబాల్‌రాజ్, తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల జగదీశ్వర్, వార్డు సభ్యులు, నవీన్‌కుమార్, సంగమేశ్వర్, ప్రకాష్ సింగ్, తేజమ్మ, నాయకులు సంతోష్‌కుమార్ పటేల్, వెంకటేషం, నర్సంహాగౌడ్, ఎజాజ్ బాబ, గడ్డం అనీల్, నాగన్న సజ్జన్‌షెట్టి, ఎంపీ



నాగన్న, బస్వరాజ్, గోపాల్ పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనం



**సదాశివపేట. జనవరి 25. (సిరి న్యూస్)** ప్రభుత్వ ఉన్నత పాఠశాల సదాశివపేట 1994-95. 10 వ తరగతి మిత్రబృందం యొక్క ఆత్మీయ సమ్మేళనం స్థానిక బసవ సేవాసదనలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 31 సంవత్సరాల క్రితం తమకు విద్యాబుద్ధులు నేర్పించినటువంటి ఉపాధ్యాయులందరికీ పాద పూజ చేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తమ చిన్ననాటి జ్ఞాపకాలను స్మృతులను చిలిపి చేష్టలను మిత్రులందరికీ గుర్తు చేసుకుంటూ ఎంతో ఉల్లాసంగా సాయంత్రం వరకు గడిపారు. ఈ కార్యక్రమంలో పిల్లోడి విశ్వనాథం, సిహెచ్ విశ్వేశ్వర్, ఏ.మల్లేశం, పి. శివకుమార్, పి. గోవర్ధన్ రెడ్డి, కే. శ్రీనివాస్,జి.వీరేశం,వి. సురేష్,పి.శ్రీకాంత్ మొదలగు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



# ప్రజాస్వామ్యం పరిరక్షణకు ఓటు ఒక ఆయుధం

**చిలిపిచేడ్ జనవరి 25 సిరి న్యూస్** చిలిపిచేడ్ మండలంలో ప్రజాస్వామ్యం పరిరక్షణకు ఓటు ఒక ఆయుధం లాంటిదని తాసిల్దార్ సహదేవ్, అన్నారు ఆదివారం చిలిపిచేడు మండలంలోని తాసిల్దార్ సహదేవ్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం నుంచి గ్రామంలో వీధుల్లో విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించారు అనంతరం ఓటు హక్కు వినియోగంపై అధికారులతో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా తాసిల్దార్ సహదేవ్ మాట్లాడుతూ ఈ జాతీయ ఓటరు దినోత్సవం గత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2011లో ప్రారంభించారు. అప్పటినుంచి ఏటా జనవరి 25 తేదీన నేషనల్ హోటల్స్ డే జరుపుకుంటున్నామని అన్నారు 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సింధుజ, ఆర్ఐ సునీల్ చౌహన్, తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది గ్రామ సర్పంచ్ జుల అనిల్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓటర్ దినోత్సవ కార్యక్రమం




**తూప్రాన్ జనవరి 25 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ మండల కేంద్రంలో ఆదివారం రోజున జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా16వ జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించిన తూప్రాన్ తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు తూప్రాన్ చౌరస్తా వద్ద విద్యార్థులు అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించి ఓటు విలువ ప్రతి ఒక్కరి అక్కుగా ప్రజలకు అవగాహన కల్పించి భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు 18 సంవత్సరాల వయసు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు తప్పనిసరి నమోదు చేసుకొవాలని ఎలక్షన్స్ సమయంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి నయాబ్ తాసిల్దార్ శ్రీకాంత్ నవీన్ సన్నీ స్వప్న మన్నె రమేష్ కళావతి కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా క్రీడా పోటీలు



**రామాయంపేట జనవరి 25 (సిరి న్యూస్)** రామాయంపేట మండల కేంద్రంలో నేతాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫుట్బాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టోర్నమెంట్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీర దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ నిర్వాహకులు బొంతల సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మున్నూరు కాపు సంఘం డైరీ ఆవిష్కరణ

- రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు



**శివంపేట్ జనవరి 25 ( సిరి న్యూస్)** రాష్ట్ర మున్నూరు కాపు సంఘం డైరీ ఆవిష్కరణ మరియు సర్పంచుల సన్మాన కార్యక్రమానికి శివంపేట మండలంలోని ఎదులాపూర్ గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు కల్లూరి హనుమంతరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ను ఘనంగా శాల్వాతో కల్లూరి హనుమంతరావు సన్మానించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఉన్న వివిధ జిల్లాలో మండలాలలో గ్రామాలలో మున్నూరు కాపు సర్పంచులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అతిథులుగా మున్నూరుకాపు అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తమ పటేల్ ప్రధాన కార్యదర్శి, పెద్ది పెంటయ్య పటేల్ డైరీ ఆవిష్కరణ కమిటీ చైర్మన్, మంగళారపు లక్ష్మణ్ పటేల్, డైరీ ఆవిష్కరణ కమిటీ కో చైర్మన్ సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిపాల్ రెడ్డి ఇంటింటి ప్రచారం



**రామాయంపేట, జనవరి 25 (సిరి వార్త)**మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలతో ఆదివారం నాడు రథసప్తమి మంచి రోజు కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం ప్రారంభించారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా రామాయంపేట మున్సిపాలిటీలు 12 వార్డులు ఉన్నాయి.. ఒకటో వార్డు, 5 వార్డు, ఏడవ వార్డు లలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రామాయంపేట మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు వార్డులలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు, స్థానిక మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి,పార్టీ నాయకులు గజవాడ నాగరాజు, వై రమేష్ రెడ్డి, ఎనిషెట్టి సంతోష్ తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు..

# కళ్యాణ లక్ష్మి పేదింటి ప్రజలకు వరం

- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్

**మెదక్ ప్రతినిధి:జనవరి 25(సిరి న్యూస్)** కళ్యాణలక్ష్మి పథకం పేదింటి ప్రజలకు వరం అని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ప్రజలకు వరం అని ఆయన అన్నారు. నియోజక వర్గంలోని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్, సీనియర్ నాయకులు మ్యాకల రవి తదితరులు పాల్గొన్నారు.




# మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 385వ వారం స్వచ్ఛభారత్

**తూప్రాన్ జనవరి 25 సిటీ న్యూస్** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ఆదివారం రోజు 385 వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామంలోని పలు వార్డులలో చెత్తాచెదారంతోపాటు పిచ్చి మొక్కలు ప్లాస్టిక్ కవర్లను తొలగించి శుభ్రపరిచారు మేము సైతం అంటూ గ్రామంలోని చిన్నారులు శ్రమదానంలో పాల్గొని గ్రామస్తులలో మరింత ఉత్సాహాన్ని నింపారు ప్రతి ఆదివారం గ్రామంలో స్వచ్ఛభారత్ లో భాగంగా రెండు గంటలపాటు శ్రమదానం చేస్తున్నట్లు సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ తెలిపారు 16 వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని గ్రామస్తుల కు ఓటు హక్కు ప్రాధాన్యతపై వివరించారు కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ మాజీ సర్పంచ్ మహాదేవి నవీన్ యాదవ్ ఉపసర్పంచ్ పల్లెపాటి స్వామి వార్డు సభ్యులు యువత పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

### అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

**వెల్దుర్తి,జనవరి 25,( సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం రామయ్యపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పావని మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చదువు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పావని మహేందర్ మాట్లాడుతూ, చిన్న వయసులోనే విద్యపై ఆసక్తి పెంపొందించడం ఎంతో ముఖ్యమని, అక్షరాభ్యాసం ద్వారా పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.